# 3 బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ మన FPOకు ఇవ్వవలసిన ఋణ దరఖాస్తును ఎలా మదింపు చేస్తుంది?

హిమాంశు వఘేలా , ఎఫ్.డబ్ల్యు.డబ్ల్యు.బి

మన ఎఫ్.పి.ఓ వ్యాపార అభివృద్ధి ప్రణాళికను తయారు చేసుకొని పెట్టుబడి ఋణం కొరకు బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలకు పత్రాలను సమర్పించినపుడు, వారు మన ఋణ దరఖాస్తును ఎలా మదింపు చేస్తారో చూద్దాం.

ప్రతి బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ వారి స్వంత ఎఫ్.పి.ఓ రేటింగ్ సాధనం మరియు ఋణ మదింపు పద్ధతిని కలిగి ఉంటాయి. వారు ఎక్కువగా ఈ క్రింద పేర్కొన్న విధానాలను అనుసరిస్తారు.

ఎఫ్.పి.ఓ ఋణం కొరకు సమర్పించిన ప్రతిపాదనలు ఆర్థికంగా లాభదాయకంగా ఉందో లేదో తెలుసుకోవడానికి బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు రుణ దరఖాస్తుతో పాటు ఎఫ్.పి.ఓ సమర్పించిన అన్ని పత్రాలను తనిఖీ చేస్తాయి.

అనగా ఎఫ్.పి.ఓ చేపట్టబోయే కార్యకలాపాలు తగినన్ని లాభాలను ఆర్జిస్తాయో లేదో, తెలుసుకోవడానికి ఎఫ్.పి.ఓ ఏ అవసరం కొరకు మరియు ఎంత ఋణం అడుగుతున్నారో తెలియజేయాలని బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు కోరుతాయి.


ఎఫ్పిఓ చేపట్టాలని నిర్ణయించిన వ్యాపారం నుండి వచ్చే లాభాలు, సంస్థ నిర్వహణతో పాటు తీసుకున్న ఋణాన్ని కూడా సకాలములో తిరిగి చెల్లించగలదో లేదో కుడా బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు గమనిస్తాయి.

ఎఫ్.పి.ఓ సమర్పించిన వ్యాపార అభివృద్ధి ప్రణాళిక అమలు సాంకేతికంగా సాధ్యమవుతుందా లేదా అని కూడా వారు తనిఖీ చేస్తారు. అంతే గాక ఎఫ్.పి.ఓ చేపట్టాలని నిర్ణయించిన వ్యాపారం ఆ ప్రాంతంలో సరిపోతుందా లేదా రైతుల అవసరాలకు అనుకూలంగా ఉందో లేదో బ్యాంక్ తనిఖీ చేస్తుంది.

ఉదాహరణకు, ఎఫ్.పి.ఓ పప్పు మిల్‌ను ఏర్పాటు చేయాలనుకుని దరఖాస్తు చేస్తే, ఆ ప్రాంతం లో ప్రధానంగా పప్పు ధాన్యాలు పండుతుందా లేదా మరియు ఆ ప్రాంతం లో ఇతర మిల్లులు ఉన్నాయా అని బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు చూస్తాయి.

అంతే గాక, ఒక వేళ ఎఫ్.పి.ఓ వ్యవసాయ పరికరముల అద్దె కేంద్రం (కస్టమ్ హైరింగ్ సెంటర్) ను ప్రారంభించాలనుకుంటే, ట్రాక్టర్లు మరియు పరికరాలను అద్దెకు తీసుకోవడానికి ఎఫ్.పి.ఓ సభ్యుల నుండి మంచి డిమాండ్ ఉందో లేదో బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు చూస్తాయి.

అదే విధంగా ఎఫ్.పి.ఓ పాల సేకరణ కేంద్రాన్ని ప్రారంభించాలనుకుంటే లేదా చిల్లింగ్ & ప్రాసెసింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలనుకుంటే, ఆ ప్రాంతంలోని పాడి పశువుల సంఖ్య మరియు విద్యుత్ ఇంకా నీటి లభ్యత, పాల శీతలీకరణకు కావలసిన కీలక అవసరాలు, ప్రాసెసింగ్ ప్లాంట్ మరియు ఇతర పాల శీతలీకరణ కేంద్రాల సామర్థ్యం మొదలగు వాటిని బ్యాంక్/ ఆర్థిక సంస్థలు అధ్యయనం చేస్తాయి.



## గుర్తించుకోవలసిన అంశాలు

**ఎఫ్.పి.ఓ సమర్పించే ఏదైనా వ్యాపార అభివృద్ధి ప్రణాళికలను తనిఖీ చేసి అవి సాంకేతికంగా మరియు ఆర్థికంగా అమలు చేయడానికి సాధ్యపడతాయో లేదో బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు నిర్ణయిస్తాయి.**

## బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థ ఎఫ్ పి.ఓ సమర్పించిన వ్యాపార అభివృద్ధి ప్రణాళికలను పరిశీలించి క్రింది తెలిపిన అంశాలను మదింపు చేస్తుంది

- ఎఫ్.పి.ఓ సుపరిపాలన మరియు నిర్వహణ
- ఎఫ్.పి.ఓ ఆర్థిక సామర్థ్యం (అందుబాటులోని ఆర్థిక వనరులు)
- ఎఫ్.పి.ఓ వ్యాపార అభివృద్ధి ప్రణాళిక
- ఎఫ్.పి.ఓ చేపట్టబోయే వ్యాపారములో సంభవించే ఇబ్బందులు
- ఎఫ్.పి.ఓ లో ఉన్న పద్ధతులు మరియు విధానాలు
- వ్యాపారము చేయడానికి ఎఫ్.పి.ఓ కు ఉన్న ఫార్వార్డ్ మరియు బ్యాక్ వార్డ్ లింకేజీలు

# అవుట్‌పుట్ మార్కెటింగ్‌ను మదింపు చేయు విధానము

ఎఫ్.పి.ఓ లు ఏర్పడిన మొదటి దశలలో తమ సభ్య రైతుల నుండి వ్యవసాయ ఉత్పత్తులను సమిష్టిగా సేకరించడం మరియు విక్రయించడం జరుగుతుంది. అందువల్ల ఈ కార్యక్రమాలు చేయడానికి ఎఫ్.పి.ఓలకు ఎక్కువ మొత్తంలో ఋణాలు (వర్కింగ్ క్యాపిటల్) అవసరమవుతాయి.

క్రింద తెలిపిన అర్హతలను ఎఫ్.పి.ఓ తప్పనిసరిగా బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలను పూర్తిగా సంతృప్తి పరచాలి అన్ని అంశాలను తనఖీ చేసి అవి సరిగ్గా ఉన్నాయా లేదా అని ధృవీకరించుకుంటారు

1. ఎఫ్.పి.ఓ ప్రతిపాదించిన వ్యాపారములో గత అనుభవం ఏమిటి?
2. వ్యాపార ప్రణాళికలో తెలిపిన అంచనాలను క్షుణ్ణంగా పరిశీలించడం ద్వారా వ్యాపార ప్రణాళిక యొక్క ప్రామాణికతను నిర్ధారించుకుంటారు.
3. కూరగాయల వ్యాపారము చేయుడానికి కావలసిన ఋణము కొరకు ఎఫ్.పి.ఓ దరఖాస్తు చేసినపుడు ఎఫ్.పి.ఓ వున్న ప్రాంతంలో ఆ కూరగాయలు పండుతాయా లేదా అని బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు ధృవీకరించుకుంటాయి.
4. కూరగాయల వ్యాపారము చేయుట కొరకు ఎఫ్.పి.ఓ చేసిన ఋణ దరఖాస్తులో పొందుపరిచిన సమాచారమును ఆ ప్రాంతంలోని స్థానిక సమాచారము (డేటా)తో పోల్చి ధృవీకరించుకుంటారు.
5. వ్యాపార ప్రణాళికలో పొందుపరచిన సేకరణ ధరలు ప్రస్తుత మార్కెట్ ధరలకు అనుగుణంగా ఉన్నాయో లేదో బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు తనిఖీ చేస్తాయి
6. అదే విధంగా వ్యాపార ప్రణాళికలో పొందు పరచిన వస్తువు యొక్క అమ్మకపు మునుపటి మరియు ప్రస్తుతం ధరలలో వచ్చిన మార్పులను తనిఖీ చేయడం ద్వారా అమ్మకాల ధరలు ధృవీకరరించుకుంటాయి.
7. వ్యాపార ప్రణాళికలో పొందుపరచిన విక్రయాల అంచనాల ధృవీకరణ కోసం ఎఫ్.పి.ఓ యొక్క ప్రతిపాదిత సభ్యులతో లేదా సంస్థలతో బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు మాట్లాడుతాయి.
8. అప్పు అవసరాన్ని మరియు కాల వ్యవధిని అంచనా వేయడానికి ఎఫ్.పి.ఓ వ్యాపరంలో ప్రణాళికలో చూపిన అమ్మకాల ద్వారా వచ్చే రాబడులను పరిశీలించడం జరుగుతుంది .
9. ఎఫ్.పి.ఓ ద్వారా ఏదైనా అరువు అమ్మకాలు జరిగితే, వాటి వసూలుకు తీసుకున్న చర్యలు ఏమిటి? ఇంకా నిబంధనలు మరియు షరతులు ఏమైనా ఉంటే వాటిని వ్రాత పూర్వకంగా కూడా ధృవీకరించడం జరుగుతుంది.



## గుర్తించుకోవలసిన అంశాలు

**అవుట్‌పుట్ మార్కెటింగ్ ద్వారా చేపట్టిన కొనుగోలు & అమ్మకాలు జరుపుతున్న వస్తువుల విషయంలో ఎఫ్.పి.ఓ యొక్క అనుభవం మరియు ఇతర అంశాలను బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు తనిఖీ చేస్తాయి.**

apmas

## విజయవంతమైన మరియు అంతగా విజయవంతం కాని ఎఫ్.పి.ఓల ఉదాహరణలు !

### రైతుల వద్ద నుండి ఉల్లి సేకరణ ప్రతిపాదన విజయవంతం కాలేదు

మహారాష్ట్రకు చెందిన ఒక ఎఫ్.పి.ఓ తమ రైతుల నుండి ఉల్లిని సేకరించేందుకు వర్కింగ్ క్యాపిటల్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఉల్లిపాయల వ్యాపారంలో ఎఫ్.పి.ఓకి అనుభవం లేదు, అంతేగాక అంచనాలలో చూపిన ఉల్లి పాయల ధరలు కుడా అస్థిరంగా ఉన్నవి. ఇటువంటి అస్థిరతలను ఎదుర్కొనుటకు చేపట్టవలసిన చర్యలను ఎఫ్.పి.ఓ వివరించలేదు అందువలన ఆ ప్రతిపాదన తిరస్కరించబడింది.

### ఒక విజయవంతమైన ఉదాహరణ

మధ్యప్రదేశ్‌కు చెందిన మరొక ఎఫ్.పి.ఓ రైతుల నుండి గోధుమ సేకరణ కోసం కావలసిన ఋణము కొరకు దరఖాస్తు చేసింది. గోధుమల వ్యాపారంలో ఆ ఎఫ్.పి.ఓకి తగిన అనుభవం ఉంది. వ్యాపార ప్రణాళికలో తెలిపిన అంచనాలు కుడా వివిధ సర్వేల వాస్తవిక అంచనాలకు దగ్గరగా వున్నవి.

ఎఫ్.పి.ఓ స్థానిక వ్యాపారులతో పాటు ఇతర మార్కెటింగ్ సంస్థలతో సత్సంబంధాలు కలిగి వున్నది.

ఈ సూచికల ఆధారంగా ఎఫ్.పి.ఓ కి ఋణము అందించడానికి ఆమోదించారు.

## వ్యవసాయ ఉత్పత్తి అవసరాల (ఇన్పుట్) మార్కెటింగ్

ఎఫ్.పి.ఓలకు ఋణం అవసరం అయ్యే రెండవ అతి ముఖ్యమైన కార్యక్రమం వ్యవసాయ ఉత్పత్తి అవసరాల మార్కెటింగ్. ఈ రకమైన ప్రతిపాదనలలో బ్యాంక్ లేదా ఆర్థిక సంస్థలు ఎఫ్.పి.ఓ యొక్క సభ్యుల సంఖ్య మరియు సభ్య రైతులకున్న సగటు భూమి వివరాలను తనిఖీ చేస్తాయి. ఎఫ్.పి.ఓ చేపట్టిన మార్కెటింగ్ కార్యక్రమాలు నగదు లావాదేవీలా లేదా అప్పుల ద్వారా జరుగుచున్నవా అనే అంశాలు కూడా బ్యాంక్ లేదా ఇతర ఆర్థిక సంస్థలు పరిశీలిస్తాయి. ఎఫ్.పి.ఓలు తప్పనిసరిగా తమ వ్యాపారం నగదు లావాదేవీల ద్వారా మాత్రమే జరపాలి.

అప్పు ఇచ్చే వారికి కోసం ఒక నిర్దిష్ట విధానం -- FWWB (బ్యాంకింగేతర అర్థిక సంస్థ)మార్గం

ఎఫ్.పి.ఓలు మరియు వారి ప్రమోటర్లతో FWWB తగినంత సమయాన్ని వెచ్చించి వారి ఆర్థిక మరియు ఇతర సామర్థ్య పెంపుదలకు గల అవసరాలను అర్థం చేసుకుంటుంది.

ఎఫ్.పి.ఓ లు వారి సామర్థ్యాన్ని అలాగే వారి బలాలు మరియు బలహీనతలను అర్థం చేసుకోవడానికి ఇది చాలా ముఖ్యమైన అభ్యాసం. ఎఫ్.పి.ఓలకు తగిన ఉత్పత్తులు మరియు సేవలను గుర్తించడానికి FWWBకి కూడా ఇది చాల సహాయపడుతుంది.

FWWB అనువైన పంపిణీ మరియు రీపేమెంట్ నిబంధనలు మరియు షరతులతో ఎఫ్.పి.ఓలకు కావలసిన ఉత్పత్తులను ఉపయోగానికి అనువుగా ఉండే విధముగా తయారుచేసి, సులభమైన నిభందనలతో ఋణ పంపిణీ మరియు తిరిగి చెల్లింపులకు సహకరిస్తుంది. అందువలన FWWB అందించిన వర్కింగ్ క్యాపిటల్ ను ఎఫ్.పి.ఓలు గరిష్టంగా ఉపయోగించుకుంటాయి.

**ఎఫ్.పి.ఓ ఋణ దరఖాస్తు మదింపు యొక్క అన్ని అంశాలను పరిశీలించిన తర్వాత, బ్యాంకులు మరియు ఇతర ఆర్థిక సంస్థలకు కావలసిన సమాచారాన్ని క్రింది విధంగా తెలుపవచ్చును.**

**ఋణం కోసం దరఖాస్తు చేయడానికి ముందు ఎఫ్.పి.ఓలకు కావాల్సిన అర్హతలు ఏమిటి?**


**చట్టపరమైన అనుమతులు**
ఎఫ్.పి.ఓ ల వ్యాపార కార్యకలాపాలు చేపట్టడానికి అవసరమైన లైసెన్స్‌లు మరియు ఇతర అనుమతులు కలిగి ఉన్నవా లేదా వాటిని సకాలములో రెన్యువల్ చేస్తున్నారా లేదా అని చూడాలి.

**సుపరిపాలన**
ఎఫ్.పి.ఓ పాలక వర్గ సభ్యులు సంస్థ యొక్క కార్యకలాపాల గురించి తెలుసుకోవాలి. వ్యాపారాన్ని ప్లాన్ చేయడంలో డైరెక్టర్ల ప్రమేయం, నిర్ణయం తీసుకోవడం మరియు కార్యకలాపాల యాజమాన్యం చాలా కీలకం

**నిర్వహణ పద్ధతులు**
ఎఫ్.పి.ఓ చేపట్టే వివిధ వ్యాపార మరియు ఇతర కార్యక్రమాలను వాస్తవికంగా చూపించడానికి నిర్దేశిత పుస్తక నిర్వహణ, అకౌంటింగ్ విధానాలు ఉన్నపుడు మాత్రమే ఎఫ్.పి.ఓ తమ కార్యక్రమాలు పారదర్శకంగా మరియు జవాబుదారి తనంగా చేపట్టడానికి మరియు సభ్య రైతులలో విస్వాసం పెంచడానికి అవకాశం వుంటుంది.

**అభివృద్ధి వ్యూహం**
ప్రతి ఎఫ్.పి.ఓ కుడా వాస్తవిక అంచనాల ఆధారంగా ఆచరణీయ వ్యాపార ప్రణాళికను తయారు చేసుకొని ఆ ప్రణాళిక సాకారానికి కావలసిన అభివృద్ధి ఆధారిత వ్యూహాన్ని కలిగి ఉండాలి.

**మార్కెట్ లింకేజీలు**
ఎఫ్.పి.ఓ లు వర్కింగ్ క్యాపిటల్ ఋణము కోసం దరఖాస్తు చేసే సందర్భంలో సాధ్యమయ్యే మార్కెట్ లింకేజిలను గుర్తించి ఉండాలి.




తదుపరి ప్రచురణలలో మేము ఎఫ్.పి.ఓలకు అవసరమైన నిధులను పరిశీలించి మరియు వాటిని పొందేందుకు మనం ఏమి చేయాలి అనే విషయాలను తెలియ జేస్తాము.

మీ ప్రశ్నలు, సలహాలు, సూచనలకు fpofinance@apmas.org కి మెయిల్ రాయండి

apmas
11 & 12, HIG, HUDA Colony, Tanesha Nagar, Near Dream Valley,
Manikonda, Hyderabad - 500089, Telangana.
Phone: +91 - 8413 - 403118
Website: http://apmas.org